# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 03 పేజీలు - 6 బుధవారం 27 నవంబర్ 2024


## జీడిమెట్ల పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం..

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్26:** జీడిమెట్ల పారిశ్రామి వాడలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. నాలుగు ఫైరింజన్‌లు, ఆరు వాటర్ ట్యాంకర్‌ల సాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఆరు గంటలుగా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నా ఇప్పటికి మంటలు అదుపు కాలేదు. ఘటనా స్థలంలో పరిస్థితిని జీడిమెట్ల సీఐ, బాలనగర్ ఏసీపీ పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం లేదని పోలీసులు తెలిపారు. అయితే భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.



- కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
- రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
- ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్26:** తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాటాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరపున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది.

వివరాలు 2లో

### జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం

## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్26:** జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా

వివరాలు 2లో

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

● రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే ● ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది ● మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని ● దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు.. ● ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ● కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది ● నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం.. ● కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి. ● సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్



**తొలి అక్షరం/సిరిసిల్ల, నవంబర్ 26:** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు

వివరాలు 2లో

### రోజురోజుకూ పెరుగుతున్న


# చలి తీవ్రత

● సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్26:** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది.సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు

వివరాలు 2లో



ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదు : రాహుల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్26:** ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్26:** రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.దిల్లీ పర్యటనలో ఉన్న

వివరాలు 2లో

## రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్

### - మెట్రో విస్తరణపై సిఎంతో చర్చించామన్న ఎన్‌విఎస్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్26:** ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హెచ్‌ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. మెట్రో రైలు ఏడేళ్లు పూర్తిచేసుకుందని.. ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణకు గర్వకారణమని చెప్పారు.'మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో నా దిష్టి బొమ్మలు దహనం చేశారు. అలా చేసినవాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారు. ముంబయి, చెన్నైలో భారీగా ఖర్చు చేసి మెట్రో విస్తరిస్తున్నారు. దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నాం. విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించాం. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్ చేశాం. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించాం. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయి. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తాం' అని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

## పరామర్శించటానికి వెళ్తే అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

### - నియంత పోకడలకు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్26:** ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫుడ్ పాయిజన్‌తో మరణించిన గిరిజన పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్‌ను అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ ప్రభుత్వం తూర్పార పొడస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కార్ నిదర్శనమని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు. మీడియాపై ఆంక్షలు విధించారు.

## ఇచ్చిన మాట ప్రకారం కులగణన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాల వ్యవహారం... కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం

(మొదటి పేజీ తరువాయి)

అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణనాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷-దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్తోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని.. కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని.. నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

## గెలిస్తే..సరేసరి..లేకుంటే ట్యాంపరింగా?

### - కెఎ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్26:** గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు.ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 26:** మంగళవారం తొర్రూర్ పట్టణం కేంద్రంలోని అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు కుంటకొమ్ము (పెద్ద) సోమయ్య హఠాత్ మరణం చెందారని తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చిన తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ తొర్రూర్ మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి, తొర్రూరు మాజీ సర్పంచ్ శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.మంగళపల్లి చిన్ను వేల్పుల మహేష్ మంగళపల్లి యాకయ్య కుంట కొమ్ము యాకయ్యగారు, ఎల్లయ్యగారు, యాకయ్యగారు, వెంకన్నగారు మరియు శేఖర్ గారు తదితరులు నివాళులర్పించడం జరిగింది.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుల్లో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్26:** దుగ్గొండి మండల కేంద్రంలోని మందపల్లి గ్రామంలోప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు ఎంఎల్ సిలు బస్వరాజు సారయ్య,అలుగుబెల్లి నర్సిరెడ్డి దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తునామన్నారు. భాగంగా( ఎంజీఎన్ ఈఆర్ఎస్) కింద పనులను ప్రారంభించు కోవడంశుభపరిణా మంఅన్నారు కలెక్టర్, ఆర్డీవో, ఇతరఉన్న తాధికారులు, మండల అధికారులు ప్రజాప్రతినిధులు,నాయకులు,మహిళలుతదితరులు పాల్గొన్నారు

# బుజ్జి అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 26:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం భగ్న తండాకు శివారు దుర్గ భవాని తండాకు చెందిన జాటోతు బుజ్జి(45) అదృశ్యమైనట్లు భర్త జాటోతు దేవు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించారు. ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం బుజ్జి గత మూడు రోజుల కిందట ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగిందని ఇటీవల తన బిడ్డ గుగ్లోత్ లావణ్య హైదరాబాద్ లో ఉండ చూసి రావడం కోసం అమెదగ్గరకు వెళ్లి వస్థానానని చెప్పగా బుజ్జి భర్త ఇంటి దగ్గర వరి కోత పని ఉనందున్న వెళ్లవద్దని చెప్పడం జరిగిందన్నారు. అయినా పదే, పదె తన బిడ్డ దగ్గరకు వెళ్ళి వస్తాన్ని చెప్పదజరిగిందని ఇదే క్రమంలో ఈ నెల 24 ఇంటి నుండి చెప్పకుండా వెళ్ళడం జరిగిందన్నారు.కుటుంబ సభ్యులు బంధువులు ఇండ్ల లో వెతికినా ఆచూకీ దొరకలేదని,ఇంటి నుండి వెళ్ళేటపుడు బుజ్జి తెలుపు,గోధుమ రంగు చీర,ఎరుపు రంగు జాకెట్ ధరించడం,జరిగిందన్నారు. అదృశ్యం మైన బుజ్జికి మతిమరుపు ఉన్నట్లు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు వెల్లడించారు.

# ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తా...

- పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 26:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన ఉపాధి దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండలం, లక్ష్మణ్ తండాలో (ఎన్ఆర్ఈజిఎస్)నిధులతో మంజూరైన సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ ప్రారంభానికి భూమి పూజ కి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల్లో సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు, త్వరలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, మూడో విడత రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి పని చేస్తూ ప్రజల అభివృద్ధికి దోహదం

- ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తనుజ
- సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాకూబ్ అలీ




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 26:** ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి పని చేస్తూ ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తనుజ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాకూబ్ అలీ అన్నారు. మంగళవారం చర్లపాలెం ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో నిర్వహించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తనుజ పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాకూబ్ అలీ మాట్లాడుతూ..రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు. రాజ్యాంగం దేశంలో ఉన్న పౌరులందరికీ ఎంతో పవిత్రమైనదని, అందరికీ సమన్యాయం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అందించిందని,రాజ్యాంగ ప్రవేశికను పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఉపాధ్యాయ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి ,కృష్ణ, కరుణాకర్ రెడ్డి ,సంపత్, స్వర్ణలత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఆరు సంవత్సరాల లోపు

# పిల్లలకు పౌష్టికాహారం

- అందించడంతోపాటు మొదటి అక్షరాభ్యాసం అంగన్వాడి కేంద్రాల నుండే ప్రారంభమవుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 26:** గర్భిణీలకు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు మొదటి అక్షరాభ్యాసం అంగన్వాడి కేంద్రాల నుండే ప్రారంభమవుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా దేవరుప్పల మండల కేంద్రంలోని నూతన అంగన్వాడి కేంద్ర పనులను వేద పండితుల మంత్రోత్సణల మధ్య శాసోప్తంగా పూజలు చేసి ,సుమారు 12 లక్షల రూపాయలు విలువగల నిధులతో మంజూరైన నూతన అంగన్వాడి కేంద్ర శంకుస్థాపన పనులకు భూమి పూజ చేసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు,నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు,గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు,నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని,ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్‌యస్ అప్పలరావుపేట విద్యార్థికి ఇన్స్పైర్ అవార్డు



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ అప్పారావుపేట విద్యార్థి దలదుల అఖిల్, శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో రూపొందించిన ఇన్స్పైర్ ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న ఇండోర్ పొల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్ట్ అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దలదుల అఖిల్ రూపొందించిన ఇండోర్ పొల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్టు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురిని ఆకట్టుకున్నది. వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ విద్య వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేట మండలం మహేశ్వరం శివాని పాఠశాలలో మూడు రోజులపాటు జరుగుతోంది. ఇందులో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గైడ్ టీచర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థి అఖిల్ అంతర్గత కాలుష్య నియంత్రణ ప్రాజెక్టు రూపొందించి ప్రదర్శించారు. ఇంటిలో వాడే వివిధ రకాల పరికరాలు, ఉత్రే రకాలతో గాలిలో కాలుష్యం పెరుగుతుందని, బెంజిన్, ఫార్మాల్డిహైడ్ తదితర కారకాలు ఇళ్లలో నివసించే వారిలో శ్వాసకోశ వ్యాధులకు, దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణమవుతున్నాయని చూపించారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అంతర్గత కాలుష్యాన్ని నియంత్రించి న్యాచురల్ ప్యూరిఫైయర్స్ గా పేరొందిన ఇండోర్ ప్లాంట్స్ ను పెంచాలని సూచించారు. తక్కువ ఖర్చుతో గాలి నాణ్యతను మెరుగుపరచుతూ ఇంటికి శోభను తెచ్చి పెడతాయని ఈ మొక్కల వినియోగంపై దృష్టి సారించాలని ప్రాజెక్టు ద్వారా తెలియచెప్పారు. మంగళవారం నాటి ప్రదర్శనలో ఇది పలువురిని ఆకట్టుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థి అఖిల్, గైడ్ టీచర్ శ్రవణ్ ను అభినందించి ప్రోత్సహించారు.



# పెద్దవంగరలో డాక్టర్ సుధాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- డాక్టర్ సాబ్ కృషి ఫలితమే మండల ఏర్పాటు
- త్వరలో ఎమ్మెల్యేకు వినతి పత్రం
- నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



**తొలి అక్షరం/పెద్దవంగర, నవంబర్ 26:** ప్రజలందరి హృదయాలలో కొలువై ఉన్న చిరస్మరణీయుడు మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు. రాష్ట్ర రాజకీయాలలో ఒక వెలుగు వెలిగిన చరిత్ర యతిరాజరావు కుటుంబానిదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన యతిరాజారావు ఎనలేని సేవలను అందించడమే కాకుండా, ఆయన సతీమణి విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా, కుమారుడు డాక్టర్ సుధాకర్ రావు ఒకసారి ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల గుండెల్లో కారణజన్ముడుగా నిలిచిపోయాడని, రాజకీయాల్లోనే కాకుండా వైద్య వృత్తిలో కూడా మండల, నియోజకవర్గ ప్రజలకే కాకుండా రాష్ట్ర ప్రజలందరికీ వైద్య సేవలందించినటువంటి మహా వైద్యుడు డాక్టర్ సుధాకర్ రావు విగ్రహాన్ని పెద్దవంగరం మండల కేంద్రంలో ఆయన ప్రథమ వర్ధంతి మార్చి 13 లోపు ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలోనే గ్రామ, మండల ప్రజలందరితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు.

# తండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్..

- నూతన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ స్కూల్ భవనాలకు శంఖుస్థాపన..







**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 26:** తండాలను అభివృద్ధి పరచి మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం మని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు.మంగళ వారం మండలంలోని రత్తిరాంతండా లో అంగన్వాడీ పాఠశాల,హేమ్లా తండాలో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన నిర్వహించారు.ఆనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీకి అంగన్వాడీ స్కూల్ భవనాలు, గ్రామపంచాయతీ బిల్డింగ్స్ నూతనంగా నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామాలలో పండగా వాతావరణానికి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దన్నసరి అనసూయ సీతక్క,కృతనిశ్చయంతో ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందులో భాగంగానే ఉత్తర తండా గ్రామ పంచాయతీ రాయానికుంట తండాలో అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ కి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.గతంలో హేమ్లా తండాకు గ్రామ పంచాయతీ భవనం కావాలని అడగడం జరిగిందని,వెంటనే స్పందించి మంజూరు చేయడం జరిగిందన్నారు.మండలంలో హేమ్లాతండా కాంగ్రెస్‌కు కంచు కోటగా నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్త కు ధన్యవాదాలన్నారు.ఎక్కడ గిరిజన గ్రామా తాండాలు వున్నాయో అక్కడ గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రాల కు భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చి త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలోఎంపిడిఓ బాలరాజు,పీఆర్ డి ఈ రాజశేఖర్, వ్యవసాయ అధికారి యాస్మిన్ ఎంపీఓ పద్మ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ పెరుమాళ్ళ గుట్టయ్య గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేశ్,రత్తిరాం తండా మాజీ ఎంపీటీసీ మధన్ లాల్, తొర్రూరు ఎ ఎం సి డైరెక్టర్ భాస్కర్ నాయక్ . మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ , సీనియర్ నాయకులు నెలకుర్తి వెంకటరెడ్డి దొనికని శ్రీనివాస్, దాసరి ప్రకాష్. మాధరి ప్రశాంత్,గ్రామపార్టీ అధ్యక్షులు యాకూబ్ నాయక్,నాయకులు రాజు నాయక్, శ్రీను నాయక్ ,రవి నాయక్ ,మాజీ సర్పంచ్లు, మాజీ వార్డు మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ బిఎస్పితోనే సాధ్యం..!!

- బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ ...




**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)నవంబర్ 26:** రాజ్యాంగ రక్షణ బిఎస్పీ తోనే సాధ్యం అని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శిదార్ల శివరాజ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.మంగళ వారం బిఎస్పీ జిల్లా యూనిట్ ఆద్వర్యం లో 75వ రాజ్యంగ రక్షణ ను పురస్కరించుకొని అమలు కార్యక్రమం ఒక ప్రైవేట్ కళాశాలలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లిఉపేందర్ అధ్యక్షత నిర్వహించారు.తొలుతగా డాక్టర్ అంబెద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనతరం జరిగిన దార్ల శివరాజ్ మాట్లాడుతూ, భారత దేశంలో మనుధర్మ శాస్త్రం,భారత రాజ్యాంగాం అన్నట్లు గ పోరాటాలు జరుగుతున్నవని,కొందరు మతాన్ని అడ్డు పెట్టుకొని రాజ్యంగంను చట్ట బద్దంగా రద్దు చేసి అనాగారిక సమాజాన్ని పునర్నిర్మాణం చేయడానికి రాజ్యాంగమునే వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు..రాజ్యాంగం అమలుకు ముందు బిసి,ఎస్టి, ఎస్సీ, మత మైనారిటీలు అన్ని కులాల్లోని మహిళలకు చదువు, ఓటు, ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాల్లో ఇలా అనేక విషయాల్లో ఎలాంటి హక్కులు, అవకాశాలు, అధికారాలు , ఆత్మ గౌరవం ఏవి లేవని ఆందోళన వ్యక్తం చేశారు. తన సర్వం త్యాగం చేసి రాజ్యాంగము ద్వారా అనేక హక్కులు కల్పించిన డాక్టర్ అంబెద్కర్ పోరాటం ను బ్రతికించడానికి మనం నిత్యం రాజ్యాంగము డాక్టర్ అంబెద్కర్ గురించి నిరంతరం ప్రజలకూ తెలిపి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, కోశాధికారి తప్పేట్లా చాణక్య, షీలా, రమేష్, సుకన్య, రవీందర్ తదితులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/చెన్నారావుపేట్ నవంబర్ 26:** రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథం: ఉప్పరపల్లి హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సునీత75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్. ఉప్పరపల్లి లో సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్ మరియు హంస రామకృష్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగదినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి హెచ్.ఎం. ఎస్.సునీత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గురించి, దాని ప్రాశస్త్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి అర్థం చేయించారు. రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రంగవల్లులతో రాజ్యాంగం గురించి చిత్రించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించారు.ఇంచార్జ్ హెచ్ఎం సునీత మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించడానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మొదలైన మేధావులు ఎంతో శ్రమ పడ్డారని, భారతీయులందరికీ రాజ్యాంగము పవిత్ర గ్రంథం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీతతో పాటు సీనియర్ ఉపాధ్యాయులైన రాగి శశిధర్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్ పాల్గొన్నారు.

# ఘనంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ వేడుక



**తొలి అక్షరం/నర్సంపేట నవంబర్ 26:** ప్రభుత్వడిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమాని కి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించి,మాట్లాడుతూ...డా.బి.ఆర్ అంబేద్కర్ 125 వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని,2015 నుండి భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు నవంబర్ 26'ను రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామనీ ప్రపంచంలో భారతరాజ్యాంగము అతి పెద్ద లిఖిత రాజ్యాంగమనీ దీని ద్వారా ప్రజలకు అనేక రక్షణలు కల్పించబడ్డాయనీ ముఖ్యంగా రాజ్యాంగ ఆధికృత,ప్రజా స్వామ్యం,సమాఖ్యవిధానం,లౌకికవిధానం,సమన్యాయం, సార్వభౌ మాధికారం లాంటి మౌలిక లక్షణాలను కలిగి నేటికీ ఆచరణాత్మకంగా ఉందని చెప్పారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్.కమలాకర్ ఈ సందర్భంగా,తన సొంత డబ్బుల తో,డిగ్రీ,పీజీ మరియు ఉన్నత విద్యా కోర్సుల అధ్యయనానికి,పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు వివిధ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షల'కు తోడ్పడే అనేక విలువైన, ఉపయుక్తమైన రాజనీతి శాస్త్ర గ్రంధాలను సమకూర్చి, డిపార్టుమెంటల్ లైబ్రరీని ఏర్పాటుచేసి, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. భవిష్యత్తులో అత్యంత విలువైన పుస్తకాలతో అనేకమంది విద్యార్థు లకు ఉపయోగపడే విధంగా ఒక ఆదర్శ రాజనీతి శాస్త్ర గ్రంథాలయాన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు కమలాకర్ చెప్పారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కళాశాల ఎన్.ఎస్.ఎన్ ప్రోగ్రాంఆపీసర్లు. డా.ఎం.రాంబాబు, డా.డి.సంధ్య,మరియు,మరొక రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వి.శ్రీనివాస్ లు కీలకపాత్ర పోషించారు. అధ్యాపక బృందండా .కే.సత్యనారాయణ, బి.సత్యనారాయణ, డా.ఎం.సోమయ్య, ఎం.ఎం.కే.రహీ ముద్దీన్, డా.గాయత్రి,డా. భద్రు,ఆర్. రుద్రాణి, ఆర్.గణేష్,డా .పూర్ణచందర్,ఎస్. రజిత,వీరన్న, రమేష్,ఆర్. మాధవి,గ్లోరీ, భార్గవి,రాకేష్, లక్ష్మి,నిజాం,శ్రీధర్,దేవేందర్,ఆనందరావు,కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్ట సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలర్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాటోత్ అనిల్ నాయక్



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం విద్యాహక్కు చట్ట సాధన సమితి జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారతదేశంలో రాజ్యాంగం దినోత్సవంలో భాగంగా ప్రతి ఒక్క పౌరుడికి హక్కుల సంక్రమించాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనే, ప్రతి ఒక్క వ్యక్తి హక్కులను పొందుతున్నారు, ఈ రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్క పౌరునికి ప్రతి ఒక్క పుట్టిన బిడ్డకి అందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్య అందించాలని కల్పించారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో 25% సీట్లని ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ బిడ్డలకు కేటాయించాలని చట్టం చేశారు. దాన్ని అమలుపరుస్తలేరు కావున ఇప్పటినుండి అయినా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని అంబేద్కర్ సాక్షిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందని, శంకర్ నాయక్ తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాటోత్ అనిల్ నాయక్ మాట్లాడుతూ విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని రాజ్యాంగం కల్పించినటువంటి ప్రతి హక్కుని అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ పేద బిడ్డల కోసం 25% సీట్లని కచ్చితంగా అమలు చేయాలని, ఆయన పోరాటానికి మద్దతు తెలియజేయాలని, ప్రజలను కోరారు. విద్యాహక్కు చట్టం అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్య హక్కు చట్ట సాధన సమితి జిల్లా కమిటీ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ లక్ష్యం: నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**తొలిఅక్షరం/ నెక్కొండ, నవంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,నెక్కొండ మండలం నాగారం గ్రామంలో ఐకెపి కి చెందిన ఝాన్సీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2,320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక ఐకెపి మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ

# కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ,నవంబర్ 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.జీవన్ కుమార్ మరియు సిబ్బంది భారత రాజ్యాంగం గురించి, కమిటి గురించి సర్వసత్తాక ,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర గురించి చెప్పడం జరిగింది. అలాగే ప్రియాంబుల్ ను విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ గట్టిగుండె. వెంకయ్య, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ జి. లక్ష్మా నిర్వహించారు. డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం, డాక్టర్ సేత్రామ్, డాక్టర్ జి వరలక్ష్మి, డాక్టర్ కే నర్సింహారావు, ఎం వెంకటరమణ, సురేందర్ రెడ్డి , వెంకన్న , రవి నాన్ టీచింగ్ సిబ్బంది ఎస్ కే యాకూబ్ ,నరసయ్య, రమాదేవి ,ఉప్పలయ్య, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

# చిత్ర లేఖనంలో ప్రతిభ కనబరిచిన "ధనుష్,ఆనంద్"

- నగతు బహుమతి కైవసం...





**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 26:** నెల్లికుదురు మండలం మునిగల వీడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బొల్లి కొండ ధనుష్ , జాటోతుఆనంద్ లు ప్రతిభ కనబరిచిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల హైదరాబాద్ లో ఎన్ టి పి సి భవనంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీలో జూనియర్ , సీనియర్ విభాగంలోతమ ప్రతిభ కనబరిచి నాలుగవ స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయి జరిగిన చిత్రలేఖనం పోటీలో గ్రూప్ ఎ లో .ధనుష్ నాలుగవ బహుమతి రూ,7000, నగతు పొందగా ,గ్రూప్ బి లో %దీ%. ఆనంద్ నాలుగవ బహుమతి రూ 7000 గెలుపొందడం జరిగిందని,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న వెల్లడించారు.గెలుపొందిన విద్యార్థులను అలాగే డ్రాయింగ్ టీచర్ దొరపల్లి రాజేష్ ను ఈ సందర్భంగా హెచ్ ఎం స్వప్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటివిద్యార్దులుఅభినందించారు.

# డీఈఓని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి..



**తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబర్26:** మహబూబాబాద్ డీఈఓ ఏ రవీందర్ రెడ్డిని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛం అంద జేసి సన్మానించారు.మంగళ వారం అయన చాంబర్లో డిఈ ఓ రవీందర్ రెడ్డిని కలిసిన వారిలోనెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,పార్వతమ్మ గూడెం యుపిఎస్ హెచ్ఎం నరేందర్ కుమార్ ,నెల్లికుదురు మండల నాయకులు పట్నం శెట్టినాగరాజ్ నెల్లికుదురు మండల నాయకులు బండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 26:** మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జి సత్య ప్రసాద్ సమగ్ర కు టుంబ సర్వే యొక్క ఆన్లైన్ డాటా ఎంట్రీ ఆపరేటింగ్ పరిశీలించారు క లెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుం బ సర్వే చేసినటువంటి వివరాల నుఆన్లైన్ డాటా ఎంట్రీ ఆపరేటింగ్ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించి నారు ఈ కార్యక్రమంలో మున్సిప ల్ కమిషనర్ టి మోహన్ మున్సిప ల్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం

## ● అలంఖానిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అలంకానిపేట లో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత డా.భీంరావు అంబేద్కర్‌కే దక్కుతుందని ప్రజాస్వామ్య దేశం కోసం దేశంలోని పౌరుల హక్కులు, విధులను రాజ్యాంగం నిర్ణయిస్తుంది. ఇది ప్రభుత్వంలోని వివిధ హక్కులు, విధులను కూడా నిర్వచిస్తుంది. రాజ్యాంగం అనేది ఏ దేశంలోనైనా పాలనా వ్యవస్థ, రాష్ట్రాన్ని అమలు చేయడానికి రూపొందించిన పత్రం. రాజ్యాంగం ఆవశ్యకతను గ్రహించి, భారతదేశం కూడా స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగాన్ని ఆమోదించింది. రాజ్యాంగాన్ని రూపొందించడానికి, అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, వారి నుండి మంచి నియమాలు, చట్టాలను సంగ్రహించి భారత రాజ్యాంగాన్ని రూపొందించారు.భారత రాజ్యాంగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, రాజ్యాంగం, అంబేద్కర్ ఆలోచనలు, భావనల ప్రాముఖ్యతను వ్యాప్తి చేసే లక్ష్యంతో ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ దినోత్సవాన్ని మొదటిసారిగా ఎప్పుడు జరుపుకున్నారు.. ఈ రోజును జరుపుకోవడానికి కారణం ఏమిటి ? భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం.భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత డా.భీంరావు అంబేద్కర్‌కే దక్కుతుంది. రాజ్యాంగ పరిషత్



ముసాయిదా కమిటీకి బాబా సాహెబ్ చైర్మన్. ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని కూడా అంటారు. రాజ్యాంగ పరిషత్‌లో 389 మంది సభ్యులు ఉన్నారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దీనికి అధ్యక్షుడు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. ఇందులో 448 వ్యాసాలు, 12 షెడ్యూల్‌లు, 25 భాగాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం సమాఖ్య ఏకీకృతమైనది. మన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో. అలంఖానిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భారతరాజ్యాంగ దినోత్సవం నిర్వహించడమైనది.జడ్పీఎస్ఎస్ ఇంచార్జి ఎచ్ఎం మాట్లాడుతూ భారత రాజ్యాంగం – భారత దేశానికి సర్వోత్కృష్ట చట్టం. భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని. ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొమ్ము కార్తీక్ మాట్లాడుతూ భారతదేశం యొక్క రాజ్యాంగం దేశం యొక్క పాలనను రూపొందించే పునాది చట్టపరమైన పత్రంగా అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇది భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా స్థాపిస్తుందని, ఇది న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిస్తుందని అన్నారు. అలాగే పాఠశాలలో పెట్టే విగ్రహాలను జ్యోతిరావు పూలె, భారతరత్న భారతరాజ్యాంగ శిల్పి అంబేద్కర్ అలాగే చదువుల తల్లి సావిత్రి బాయి పూలె విగ్రహాలను పెట్టే విధంగా ఉపాధ్యాయులు సూచించాలని, కోరారు. వరప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ఇంచార్జి ఎచ్ఎం రజిత దేవి, ఉపాధ్యాయులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అన్వేష్, ప్రధానకార్యదర్శి వెంకటేష్, సల్మాన్ రాజ్, శ్రవణ్, భాస్కర్, అఖిల్, సింహాద్రి, ఉదయ్, సందీప్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మనోహర్, సన్ని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కి లేదు

● అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
● సామాజిక న్యాయం కుల గణనతోనే సాధ్యం
● పలు అభివృద్ధి పనులకు,శంకుస్థాపన ప్రారంభోత్సవం
● ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్









**తొలి అక్షరం/ నర్సింహులపేట, నవంబర్26:** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నానని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు.మండలంలోని వంతడపల గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రూ.44.85లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసి.సుదీర్ఘ రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు.కేసీఆర్ చేసిన అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టి పాలన కొనసాగిస్తున్నామని గత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. హామీలను దఫ దఫాలుగా నెరవేరుస్తుందని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లోని బెల్లం ఇసుక తదితర బంద్ చేపించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు,తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్,పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్,మరిపెడ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి,తహశీల్దార్ నాగరాజు,మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్య,మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి, బొబ్బ సోమిరెడ్డి.పిఎసిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దశ్రు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదల రామకృష్ణ,వంతడపల గ్రామ శాఖ అధ్యక్షుడు కమటం వెంకన్న,యూత్ అధ్యక్షుడు చింతపల్లి ఉపేందర్,వెలిశాల యాకయ్య, రాములు, మధు,నాగేశ్వరరావు,లింగన్న,రేఖ అనిల్,యాదగిరి, శ్రీకాంత్, యాకయ్య కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల దాతృత్వం..

● పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి...





**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 26:** తాము చదువుకున్న పాఠశాలకు విద్యార్థులకు తమకు తోచిన సహాయం చేయాలనే తపనతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ చేసి తమ దాతృత్వం చాటుకున్నారు. నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూటి భిక్షపతి కుమారులైన తూటి ముఖేష్ రెడ్డి,మహేష్ రెడ్డి పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారంతో పాఠశాలలో పదవ వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులు మంచి జి పీఏ తో ఉత్తీర్ణులు కావాలనే మంచి ఆలోచనతోఅద్భుతమైన స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగిందని.పాఠశాల పూర్వ విద్యార్థులైన తూటి ముఖేష్ రెడ్డి, తూటి మహేష్ రెడ్డి లు వెల్లడించారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను విద్యాపరంగా సపోర్ట్ చేయుటకు మేము సైతం అంటూ ముందుకు వచ్చి వేల రూపాయల అద్భుతమైన స్టడీ మెటీరియల్స్ ను అందించినందుకు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల తరపున, వారి తల్లిదండ్రుల తరపున, పాఠశాల తరపున కృతజ్ఞతలు వెల్లడించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత విలువైనది భారత రాజ్యాంగం: టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 26:** ప్రపంచంలో భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు చింతల సురేష్ అన్నారు,భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక కేజీబీవీలో రాజ్యాంగ దినోత్సవం అవగాహన సమావేశం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి క్లబ్ సభ్యులు రాజ్యాంగం పట్ల పిల్లలందరికీ కూడా అవగాహన కల్పించారు.ఈసందర్భంగా చింతల సురేష్ మాట్లాడుతూ.. పిల్లలచేత ప్రతిజ్ఞ చేయించారు.సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యత రాజ్యాంగం మన భారతదేశ రాజ్యాంగం అని కొనియాడారు.అదేవిధంగా స్త్రీలు హింసకు వివక్షకు గురవుతున్న సందర్భంలో హింసకు తావులేని స్వేచ్ఛాయిత సమాజాన్ని నిర్మించడంలో బాలికలు రాబోయే కాలంలో కీలకపాత్ర వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్,కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్ బాతుక బుచ్చిరామయ్య కొలుపుల శ్రీనివాస్ మరియు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మనెమ్మ, సబిత, నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 26:** జగిత్యాల జిల్లా కోరుట్ల మెట్ పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం పట్టణం పోలీస్ స్టేషన్ ఆవరణలో జగిత్యా ల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదే శాల మేరకు మెట్ పల్లి డిఎస్పి రా ములు ఆధ్వర్యంలో రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది.ఈ సందర్భంగా డిఎస్పి రాము లు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ని రౌడీషీటర్లకు అందరికీ ఎటువం టి అసాంఘిక కార్యకలాపాలు చే యకూడదని చట్ట విరుద్ధ పనులు చేయకూడదని సత్ప్రవర్తన కలిగి ఉండాలని తెలిపారు.అదేవిధంగా వారి యొక్క ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచే విధం గా చర్యలు తీసుకోవాలని అధికా రులకు డిఎస్పి సూచించారు. మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై లు పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు

# మద్యం మత్తులో లారీ డ్రైవ్....

## - డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసిన పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ..



**తొలి అక్షరం/పెద్దపల్లి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లి వైపు ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్ సాయంత్రం ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. మద్యం మత్తులో అతి వేగంగా అజాగ్రత్తగా కర్రల లోడ్తో ఉన్న లారీ ని డ్రైవరు జాతీయ రహదారిలో ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ వాహనదారులులను ఇబ్బందులకు గురిచేస్తూ లారీ అదుపుతప్పి రోడ్డుపై నాట్యం చేస్తున్నట్లు డ్రైవ్ చేస్తూ నడపడం చేస్తున్నాడనే సమాచారం పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కు రాగా వెంటనే సీఐ స్పందించి అక్కడికి చేరుకోని మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 360 పర్సెంటేజ్ రావడం జరిగింది.లారీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ ఎవరికీ ప్రమాదం జరగకుండా వెంటనే స్పందించి ఎంతో మంది వాహనాలకు, వ్యక్తులకు ప్రాణ, ఆస్థి నష్టం కలగకుండా స్పందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వారి సిబ్బంది కి వాహనదారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం పాల్గొన్న నగర మేయర్ సునీల్ రావు..



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, నవంబర్ 26:** కరీంనగర్ పట్టణంలోని ప్రాచీన విద్యా సంస్థ నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో నేషనల్ ప్యాలెస్, హుస్సేనిపురలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వై.సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు, మాజీ డిప్యూటీ మేయర్ మొహమ్మద్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్లు గౌషియ బేగం, అజహరుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టరేట్‌లో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన అధికారులు..

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, నవంబర్ 26:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తాం

- తొర్రూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 26:** అంగన్వాడి కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తాం అని ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తొర్రూర్ మండలం, హరిపిరాల గ్రామంలో సుమారు పన్నెండు లక్షల (ఎన్ఆర్ఈ జి ఎస్)నిధులతో మంజురైనా అంగన్వాడీ భవనా నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి మరియు తొర్రూర్ మండలం లోని చింతలపల్లి నుండి కపురియా తండా వరకు ఒక కోటి తొంభై లక్షల రూ,(సిఆర్ఆర్) నిధుల నుండి మంజూరైన బీటీ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసి ప్రారంభించి మరియు తొర్రూర్ మండలం, సోమారం గ్రామంలో (ఎన్ఆర్ఈ జి ఎస్)నిధులతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరు శంకుస్థాపన చేసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో రాష్ట్రం



అభివృద్ధి దిశగా పయనిస్తుందని,నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు, ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు,గ్రామ ప్రజలతో గ్రామంలో ప్రకటించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని



సూచించారు, గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో హామీ ఇచ్చారు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు,గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు,నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన దార్మిక సదస్సులు

- ధర్మాచార్య శ్రీ దాస్యం రంగనాథ స్వామి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి. సైదులు),నవంబర్26:** ఉప్పరపల్లి గ్రామం శివాలయంలో కార్తీక మాసం పూరష్కరించుకొని హిందూ ధర్మ ప్రచారం పరిషత్తు తిరుమల తిరుపతి దేవస్థానములు సంయుక్తముగా చేపట్టిన ఐదు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మొదటి రోజు మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి విశిష్ట రామాయణం పై ఉపన్యాసకులు ధర్మాచార్య తిరుమల తిరుపతి దేవస్థానం బాధ్యులు దాస్యం రంగనాధ స్వామి ప్రవచనములు వినిపించారు. శ్రీరాముడు మానవజన్మలో అవతరించాడు శ్రీమహవిష్ణువే రామావతారం మానవుడిగా జన్మించినారు.సీతాదేవి భూ ధరణి మాత నుండి వచ్చి మల్లీ భూమాతలోని వెళ్ళింది.శ్రీరాముడికి ఉన్న తండ్రిమాట జవాదాటాకుండా అడవులకెళ్లాడు, అతనితోనే సీతమ్మ తల్లి నడుస్తూ వెల్లింది ఒక స్త్రీ మూర్తి గృహిణి జీవన విధానం కట్టు బాట్లు, సంప్రదాయములు,భర్త పై గౌరవం,కష్టమొచ్చిన సంతోషంగా స్వీకరించడం,ఎన్నో కష్ట నష్టాలు అనుభవించిన దేవతా మానవ స్వరూపిని సీతమ్మ తల్లి భర్త గౌరవాన్ని కాపాడిన సాధ్వి ఆలా స్త్రీ జీవన లక్షణాలు ఆ సీతమ్మ తల్లి లో మనము చూడాలని ఆచరించాలని చెప్పారు.అనంతరం గ్రామస్థులు,శ్రీ రామా భజన సంకీర్తన భక్తులచే చేయించారు. అనంతరం ఆలయ అర్చకులు సోమేశ్వర శర్మ తీర్థ ప్రసాధముతొ కార్యక్రమం ముగింసింది. ఆలయ కమిటీ బాధ్యులు, విద్యార్థులు,చిన్నారులు,మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవతం చేశారు.

# 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్26:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మకమైన లిఖిత గ్రంథం అని అన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కూడిన దేశ అభివృద్ధికి సంబంధించిన పత్రం అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ తన పూర్తి సమయాన్ని, మేధస్సును రాజ్యాంగ రచనపై కేంద్రీకరించి తన ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,బాబా ఖాన్, రఘునాయక్, బసవేశ్వర్,అందే మోహన్,ముబారక్ అలీ ఖాన్,దండు శ్రీనివాస్, శ్రీను నాయక్,మల్లేష్ , ప్రవీణ్,కమ్మదనం నవీన్,కుమారస్వామి గౌడ్ పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోస్తవములు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), నవంబర్26:** నర్సంపేట సోమవారం మంగళవారం కార్తీక మాసం పూరష్కరించుకొని శ్రీ భూనిలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నర్సంపేట దేవాలయంలో సోమవారం సాయంత్రం 6.30 నుండి కార్తీక మాస దశమి సందర్భంగా స్వామివారికి దీపాలంకరణ కార్యక్రమం కనుల విందుగా భక్త మహిళా మణులమధ్య ఘనంగా జరిగింది.ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి కమిటీ సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, దుబ్బ రమేష్,రామగొని సుధాకర్,భక్తులు దాసరి శిరీష, లక్ష్మి,పద్మ,స్రవంతి, సావిత్రమ్మ,సుకన్య, శారద,శ్రీవిద్య లక్ష దీపాలంకరణ శంఖ చక్రాలు, పట్టేవర్ధనలు పూలతో కార్తీక దీపాలు ప్రమిదలతో భక్తి శ్రద్దలతో కనులవిందుగా అలంకరించారు.అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు మాట్లా డుతూ దీపేన హరతే పాపం ఇంటిల్లి పాది దేవుడి ముందు దీప హారతి వెలిగిస్తే సర్వ పాపము హరి స్తుందని దీపం విశిష్టత కార్తీక మాసంలో ఆలయ దర్శనం దీపధానం వల్ల కుటుంబం సౌఖ్యంగా ఉంటుందని భక్తులనుద్దేశించి చెప్పారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీకర్ భక్తులకు తీర్థ ప్రసాధ వితరణ చేశారు.

# పిడి చట్టం కింద నాటు సారా నేరస్తుల నిర్బంధం

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ చెందిన బానోతు సరియా పై పిడియాట్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా నిర్మూలించడం కొరకు ప విస్తృతమైన దాడులు చేయడం జరుగుతుంది. అయినప్పటికిని కొందరు వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ మళ్లీ నాటు సారా తయారీ,రవాణా, అమ్మకాలకు పాల్పడుతు ఉన్నారు. వరంగల్ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ధరావత్ ధన్ సింగ్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియా అనే వ్యక్తులు తరచుగా నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం చేస్తూ పట్టుబడినారు ఇలాంటి వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చు కోవడం లేనందున వీరిపై నమోదైన కేసుల వివరాలతో వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ గారికి నివేదిక సమర్పించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు నేరస్తులపై పిడి చట్టం ప్రయోగించి వారిని చర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధించడం జరిగింది. ఈ పి డి చట్టం కింద నిందితులను నిర్బంధించడానికి కృషిచేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్ మరియు పరకాల సిఐ తాతాజీ, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, స్టేషన్ల ఎస్సైలు సిబ్బందిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు లు అభినందించడం జరిగింది. **నాటు సారా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలుతప్పవు.** వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా నాటుసారా తయారు చేయడం రవాణా చేయడం అమ్మడం నాటు సారా తయారీకి కావలసిన ముడి పదార్థాలను అమ్మడం చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్లు చేయడం జరుగుతుంది బైండోవర్లు ఉల్లంఘించిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించడం, అయినప్పటికిని మారకుండా తిరిగి నేరాలకు పాల్పడితే పిడి చట్టం ప్రయోగించడం జరుగుతుంది. కాబట్టి ఈ నేరాలలో ఉన్నటువంటి వ్యక్తులు తక్షణం నాటు సారా యొక్క నేరాలను విడిచిపెట్టమని హెచ్చరించడం జరుగుతుంది.




# పలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్న పాలకుర్తి శాసనసభ్యులు యశశ్విని రెడ్డి



**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 26:** మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి నేడు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా. మండలంలోని కొరిపల్లి గ్రామంలో సుమారు పన్నెండు లక్షల రూ, NREGS నిధులతో నూతన అంగన్వాడీ నిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసారు గంట్లకుంట గ్రామంలో NREGS నిధులతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనులకు శంకుస్థాపన ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, తనపై ఎవ్వరు ఎన్ని, అసత్య ఆరోపణలు చేసిన పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో రోల్ మోడల్ గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని అన్నారు,గ్రామ ప్రజలతో గ్రామంలో ప్రకటించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో హామీ ఇచ్చారు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు,గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకు రావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ప్రధాన కార్యదర్శి రంగు మురళి. యూత్ ప్రెసిడెంట్ బిసు హరికృష్ణ. మండల సీనియర్ నాయకులు. మక్తర్ పాషా.తోటకూరి శ్రీనివాస్. ముత్తినేని శ్రీనివాస్. మల్లికార్జున చారి. ముత్యాల పూర్ణచందర్. వేణు. సీతరాములు. దేవేంద్ర. అనిత.మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజ య్

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 26:** మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్లలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు నిధులతో మంజూరు కాబడిన వెల్లుల్ల గ్రామం లో ని జిల్లా పరిషత్ హై-స్కూల్‌లో ఐదు లక్షల రూపాయలతో నిర్మించ బోయే ఓపెన్ జిమ్ కి మరియు అదే గ్రామంలో వడ్డెర కాలనీలో మూ డు లక్షల రూపాయలతో నిర్మించ బోయే నూతన డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.ఆయనవెంటబీఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డబ్బా ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 26:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి రెవి న్యూ డివిజన్ ఇబ్రహీంపట్నం మం డలం డబ్బా గ్రామ ప్రభుత్వ పాఠ శాల లో మంగళవారం భారత రా జ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ విద్యా ర్థుల చే చేయించడం జరిగింది ఈ సందర్భంగా భారత రాజ్యాంగం దృఢ మైనదని1949 నవంబర్ 26 రోజున ఆమోదం జరిగి నేటికీ 75 సంవత్సరం లు పూర్తి అయినదని ఈ సందర్భంగా రాజ్యాంగంయొక్క ఔనాత్యాన్ని గొప్ప దనం గురించి తెలిపారు ఈ కార్యక్రమం లో డ బ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉ పాధ్యాయులు తనుగుల రమేష్ ఉ పాధ్యాయులు మండలోజు అశోక్ అల్లకట్టు సత్యనారాయణ చిలు ముల రాజేష్ ఆడెపు నరేష్ అల్లాడి హరి ప్రసాద్ బొల్లు శంకర్ వేముల నర్సయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

